టిడ్కో గృహాలు వెంటనే అందించాలి: సిపిఎం

భీమవరం: తాడేరు రోడ్డులో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని, ఆ ప్రాంతంలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ నాయకులు ఎం.వైకుంఠరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటికే వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లు అవుతున్న ఇంతవరకు పూర్తిగా లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వలేదని పేర్కొన్నారు. అక్కడ నివాసమున్న లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని తెలిపారు. ఒకవైపు లబ్ధిదారులకు ఇళ్లు అందించకపోవడంతో వారు అద్దె ఇళ్లలో ఉంటూ అద్దెలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తయిన ఇళ్లను సైతం లబ్ధిదారులకు అందించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు ఇచ్చి అక్కడ మౌలిక వసతులు, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఎంఎల్‌సి నామినేషన్లు షురూ

నోటిఫికేషన్ విడుదల చేసిన రిట్నరింగ్ అధికారి
23వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ
24న పరిశీలన,
27 వరకూ విత్‌డ్రా పర్వం
మొత్తం 1,105 మంది ఓటర్లు
ఉమ్మడి జిల్లాలో ఐదు పోలింగ్ కేంద్రాలు
ఎన్నికల బరిలోకి స్వతంత్ర అభ్యర్థులు
టిడిపి, జనసేన అండ
ఉండనున్నట్లు ప్రచారం
ఖరారు కాని అధికార పార్టీ
అభ్యర్థుల పేర్లు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

స్థానిక సంస్థల ఎంఎల్‌సి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ మొదలైంది. గురువారం ఎంఎల్‌సి ఎన్నికల నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ అరుణ్‌బాబు విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీ వరకూ నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. 24న నామినేషన్ల పరిశీలన, 27 వరకూ విత్‌డ్రాల ప్రక్రియ సాగనుంది. అభ్యర్థుల నామినేషన్ల పత్రాలను ఎన్నికల అధికారి జెసి, ఆయన లేనిపక్షంలో డిఆర్‌ఒ స్వీకరించనున్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకూ నామినేషన్ల స్వీకరణ జరగనుంది. శివరాత్రి, ఆదివారం సెలవు దినాలు కావడంతో నామినేషన్ల స్వీకరణ ఉండదు. ఎంఎల్‌సి ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇప్పటికే నోడల్ అధికారుల నియామక ప్రక్రియ పూర్తయింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా మొత్తం 1,105 మంది ఓటర్లు ఉన్నారు. ఏలూరు, జంగారెడ్డిగూడెం, కొవ్వూరు, నరసాపురం, భీమవరం మండలాల్లోని ఎంపిడిఒ కార్యాలయాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఏలూరులో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 249 మంది ఓటర్లు, జంగారెడ్డిగూడెం కేంద్రంలో 184 మంది, కొవ్వూరులో 242 మంది, నరసాపురంలో 229 మంది, భీమవరం పోలింగ్ కేంద్రంలో 201 మంది ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ సాగించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నామినేషన్ల విత్‌డ్రా ప్రక్రియ 27వ తేదీన ముగియనుంది. ఆ రోజు సాయంత్రం ఎన్నికల బరిలో ఉండే అభ్యర్థులు ఎవరో స్పష్టత రానుంది.

ఏకగ్రీవమా.. ఎన్నికలేనా..?

జిల్లాలో స్థానిక సంస్థలకు సంబంధించిన రెండు స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల్లో అత్యధికులు అధికార పార్టీ వైసిపికి చెందిన వారే. దీంతో రెండు స్థానాలూ వైసిపికి సొంతమయ్యే అవకాశం ఉంది. అయితే ఎన్నికల ప్రక్రియ ఏకగ్రీవంగా ముగుస్తుందా.. ఎన్నికలు జరుగుతాయా అనే చర్చ సర్వత్రా నడుస్తోంది. రెండు ఎంఎల్‌సి స్థానాలకు సంబంధించి అభ్యర్థులపై అధికార వైసిపి ఇంకా పూర్తిస్థాయిలో స్పష్టత ఇవ్వలేదు. అయితే టిడిపి నుంచి పార్టీలో చేరిన బిసి అభ్యర్థి జయమంగళ వెంకటరమణకు ఒక స్థానం ఖరారైనట్లు వైసిపి నేతలు చెబుతున్నారు. రెండో అభ్యర్థికి సంబంధించి పాలకొల్లుకు చెందిన గుణ్ణం నాగబాబు పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ అధికారిక ప్రకటన వెలువడితే తప్ప స్పష్టత వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అదే తరుణంలో టిడిపి నుంచి అభ్యర్థులు ఎవరైనా పోటీలో ఉంటారా అనే చర్చ సైతం నడుస్తోంది. టిడిపి అధినాయకత్వం నుంచి మాత్రం ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీపై ఎటువంటి ఆదేశాలూ రాలేదని తెలుస్తోంది. ఎంఎల్‌సి ఎన్నికల్లో పోటీకి 14 మంది వరకూ స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉన్నట్లు తెలిసింది. స్వతంత్ర అభ్యర్థుల్లో బలమైన వ్యక్తికి పరోక్షంగా టిడిపి, జనసేన మద్దతు తెలిపే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. అదే జరిగితే ఎంఎల్‌సి ఎన్నికలు ఉత్కంఠ రేపనున్నాయి. అధికార పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో సులువుగా గెలిచే అవకాశం ఉన్నప్పటికీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు వేరేవైపు మొగ్గు చూపకుండా చూసుకోవడం సవాలుగా మారే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గెలిచే బలం ఉన్నప్పటికీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన మేకా శేషుబాబు ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిచిన పరిస్థితి ఉంది. దీంతో ఎన్నికలు జరిగితే మాత్రం అధికార పార్టీకి టెన్షన్ తప్పదన్నట్లు చర్చ నడుస్తోంది.

నోటిఫికేషన్ విడుదల అనంతరం అధికారులతో మాట్లాడుతున్న జెసి

తాడేపల్లిగూడెం ఇక రెవెన్యూ డివిజన్ కేంద్రం

ఆరు మండలాలతో కొత్త డివిజన్
పశ్చిమలోకి గణపవరం మండలం
విడుదలైన గెజిట్

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

తాడేపల్లిగూడెం కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం గురువారం గెజిట్ విడుదల చేసింది. గణపవరం మండలాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో కలుపుతూ మరో గెజిట్ విడుదల చేసింది. ఆరు మండలాలతో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటు జరిగింది. నూతనంగా ఏర్పాటైన తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్‌లో ప్రస్తుతం భీమవరం డివిజన్‌లో ఉన్న తాడేపల్లిగూడెం, పెంటపాడు, అత్తిలి మండలాలను, నరసాపురం డివిజన్ పరిధిలో ఉన్న తణుకు, ఇరగవరం మండలాలను, ఏలూరు జిల్లా నుంచి పశ్చిమగోదావరి జిల్లాలో కలిపిన గణపవరం మండలం మొత్తం ఆరు మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారు. ఇటీవలే తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుకు, గణపవరం మండలాన్ని పశ్చిమలో కలుపుతూ రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయానికి అనుగుణంగా గురువారం గెజిట్ విడుదలైంది. ఇప్పటి వరకూ రెండు డివిజన్లతో ఉన్న పశ్చిమగోదావరి జిల్లాలో ఇక నుంచి భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం డివిజన్లతో సాగనుంది. కొత్తగా ఏర్పాటైన తాడేపల్లిగూడెం డివిజన్‌కు ఆర్‌డిఒను నియమించాల్సి ఉంది. అలాగే తాడేపల్లిగూడెం పోలీస్ సబ్ డివిజన్‌కు డిఎస్‌పి నియమితులు కావాల్సి ఉంటుంది. తాడేపల్లిగూడేనికి మంత్రి పదవి వరించడం ఆ ప్రాంతానికి కొంత మేలు జరుగుతున్న పరిస్థితి కన్పిస్తోంది. టిడిపి పాలనలో తాడేపల్లిగూడెం నుంచి బిజెపి ఎంఎల్‌ఎ పైడికొండల మాణిక్యాలరావు పొత్తులో భాగంగా మంత్రి అయ్యారు. దీంతో జాతీయ విద్యాసంస్థ నిట్‌ను తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేసేందుకు ఆయన తీవ్ర ప్రయత్నం చేసి విజయం సాధించారు. ఇప్పుడు మంత్రిగా ఉన్న కొట్టు సత్యనారాయణ తాడేపల్లిగూడెంలో కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటులో విజయం సాధించిన పరిస్థితి ఉంది.

ఇఎస్‌ఐలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

సిఐటియు ఆధ్వర్యాన మోకాళ్లపై నిలబడి నిరసన

ప్రజాశక్తి - తణుకు రూరల్

స్థానిక ఇఎస్‌ఐ ఆసుపత్రి ఉద్యోగులు, కార్మికులు వైద్యపరంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగిస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ అధికారులను హెచ్చరించారు. గురువారం స్థానిక ఇఎస్‌ఐ ఆసుపత్రి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పరిశ్రమల కార్మికులు మోకాళ్లపై నిలబడి ధర్నా నిర్వహించారు. ఇఎస్‌ఐలో ఉన్న సమస్యలు పరిష్కరించి మెరుగైన వైద్యం అందించాలని, డాక్టర్లు, సిబ్బందిని నియమించాలని, అన్ని పరీక్షలు చేసి మందులు ఇవ్వాలని, ఇఎస్‌ఐ సమయాలు పాతవి కొనసాగించాలని, 30 పడకల ఆసుపత్రి నిర్మించాలని నినదించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ వైద్యపరంగా ఇఎస్‌ఐ కార్మికులు, ఉద్యోగులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తణుకు ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టరు లేక కార్మికులు నానావస్థలు పడుతున్నారన్నారు. ప్రస్తుతం డాక్టరు వారానికి మూడు రోజులే ఉండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి గుబ్బల గోపి, జిల్లా కౌన్సిల్ సభ్యులు టి.రామకృష్ణ, కె.శ్రీనివాస్, ఎం.విజయ్, ఎం.గోవిందరాజు, పి.శ్రీనివాస్, పి.సత్యనారాయణ, ఎన్.బాలాజీ, ఎన్‌వివి.సుబ్రహ్మణ్యం, టి.రమేష్ పాల్గొన్నారు.

మోకాళ్లపై నిల్చొని నినదిస్తున్న కార్మికులు

ఇంటి పేరుతో అప్పుల పాల్జేయొద్దు

ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలి
సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం

ప్రజాశక్తి - ఆకివీడు

ఇళ్ల నిర్మాణం పేరుతో బతుకు భారమైన పేదవాడిని మరింత అప్పుల ఊబిలోకి దించడం ఎంతమాత్రం సరికాదని, అందుకు ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. జగనన్న కాలనీలో పేదలకు స్థలాలు పంపిణీ చేసిన ప్రభుత్వమే పూర్తి ఖర్చు భరించి ఇళ్లను నిర్మించి లబ్ధిదారులకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తాళ్లకోడులో పేదల కోసం కేటాయించిన 74 ఎకరాల భూమిలోని ఇళ్ల నిర్మాణ పరిస్థితిని ఆయన తమ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పలువురు స్థానికులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కష్టాలు, అవసరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ఇప్పటి వరకూ ప్రభుత్వం 3200 మందికి మాత్రమే ఇళ్ల స్థలాలను స్వాధీనం చేసిందన్నారు. వీరిలో 600 నుండి 700 మంది వరకు ఇళ్ల నిర్మాణం ప్రారంభించారన్నారు. అయితే ఇంటి నిర్మాణానికి ఆరు లక్షలకుపైగానే ఖర్చవుతుండగా ప్రభుత్వం రూ.1.80 లక్షలు మాత్రమే ఇస్తోందన్నారు. ఆ సొమ్ము ఇంటి నిర్మాణానికి ఏమాత్రం సరిపోయే పరిస్థితి లేదన్నారు. ఫలితంగానే ఇళ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోందన్నారు. తప్పనిసరి స్థితిలో అప్పు చేసి ఇల్లు కట్టుకోవాల్సిన దుస్థితి ప్రభుత్వం కల్పిస్తుందని, తిరిగి ఆ అప్పును తీర్చే స్థితి పేదవాడికి లేదని అన్నారు. ఈ స్థితిలో ప్రభుత్వం వెంటనే ఇళ్ల నిర్మాణం చేపట్టని వారి స్థలాలను వెనక్కి తీసుకుంటామని ప్రకటించడం ఎంతమాత్రం అంగీకరించబోమన్నారు. ప్రభుత్వం ఇచ్చే అతి తక్కువ సొమ్ముతో బీములు, పిల్లర్లు లేకుండా గోడలపైనే శ్లాబులు వేస్తామని అధికారులు అంటున్నారని, భవిష్యత్తులో ఆ ఇళ్ల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదలను వేధిస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు, నాయకులు దోకల లక్ష్మి, పెంకి అప్పారావు, దోకల రవితేజ, షేక్ వలీ, డి.సత్యనారాయణ, గేదెల ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

స్థలాలను పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

నూరుశాతం ఫేషియల్ అటెండెన్స్ తప్పనిసరి

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

ప్రభుత్వ ఉద్యోగుల ఫేషియల్ అటెండెన్స్ ఈ నెల ఒకటో తేదీ నుండి అమల్లోకి వచ్చిందని, అయినా కొన్ని శాఖల అటెండెన్స్ నూరుశాతం నమోదు కావట్లేదని, ఫేషియల్ అటెండెన్స్ నూరుశాతం నమోదు కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా, డివిజన్, మండలస్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. విధిగా ఫేషియల్ అటెండెన్స్ నమోదు చేసుకోవాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగుల్లో మరింత బాధ్యత పెంచేందుకు ఫేషియల్ అటెండెన్స్‌ను అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. అన్నిస్థాయిలో ఉద్యోగులు విధిగా ఫేషియల్ అటెండెన్స్ వేయాలని సూచించారు. ఫేషియల్ అటెండెన్స్ ఉద్యోగుల సిఎఫ్ఎంఎస్ ఐడికి లింక్ చేశారని, తద్వారా జీతాలు క్లెయిమ్ చేయడానికి ఈ అటెండెన్స్‌ను తీసుకుంటారని తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

నిర్ణీత సమయంలో దరఖాస్తులు పరిష్కరించాలి

స్పందన ద్వారా అందిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి సూచించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. కొంతమంది అధికారులు సమస్య పరిష్కారానికి దరఖాస్తుదారునికి సరైన పరిష్కారం మార్గం చూపించకుండా స్పందన పోర్టల్‌లో ఫొటోలను అప్‌లోడ్ చేస్తున్నారని, అలా కాకుండా దరఖాస్తుదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఆదేశించారు. సోమవారం ఒక్కరోజే కాకుండా ప్రతిరోజూ సాయంత్రం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు అధికారులు తమ కార్యాలయంలో అందుబాటులో ఉండి దరఖాస్తులు తీసుకుని పరిష్కరించాలని సూచించారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం అమలులోకి తీసుకొచ్చిందని కలెక్టర్ చెప్పారు. గ్రీవెన్స్ ఎక్కువ వచ్చే శాఖలకు సంబంధించిన అధికారులతో ప్రతి మండలంలోనూ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాస్థాయిలో కూడా ఒక పిఎం యూనియన్ ఏర్పాటు చేస్తారని, వారికి శిక్షణ ఇచ్చి వారి ద్వారా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చే టెక్నికల్ సమస్యలు పరిష్కరించేందుకు వీలవుతుందని అన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వివిధ సేవలకు చేసుకున్న దరఖాస్తులు రీఓపెన్ అయితే ఆ లబ్ధిదారులతో ముఖ్యమంత్రి నేరుగా మాట్లాడతారన్నారు.

ఇకెవైసి విధిగా నిర్వహించాలి

ఆయుష్మాన్‌భవ కార్డులకు ఇకెవైసి విధిగా నిర్వహించాలని, లబ్ధిదారులకు ఆయుష్మాన్‌భవ కార్డులు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇకెవైసి వల్ల రోగికి ఆరోగ్యశ్రీ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు పొందేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి మండల అధికారీ దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ కె.కృష్ణవేణి, డిఎల్‌డిఒ కెసిహెచ్.అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, డివిజన్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఆర్‌సి జిఒ 159 రద్దు కోరుతూ ధర్నా

ప్రజాశక్తి - భీమవరం రూరల్

మున్సిపల్ కార్మికులకు నష్టం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎఫ్‌ఆర్‌సి జిఒ నెం.159ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.వాసుదేవరావు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం నేటికీ అమలు చేయలేదని విమర్శించారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, కనీస వేతనం రూ.26 వేలు ఇస్తానని చెప్పి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆప్కోస్ ఏర్పాటు ద్వారా కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేసిందని విమర్శించారు. ఆప్కోస్ విధానంలో సాంకేతిక ఇబ్బందుల వల్ల కార్మికులను తొలగించి సంవత్సరం గడుస్తున్నా తిరిగి విధుల్లోకి తీసుకోలేదని, దీనిపై అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ హాజరు పేరుతో కార్మికులను వేధిస్తూ ఉద్యోగ భద్రత లేకుండా ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. పర్మిట్ కార్మికులకు సరెండర్ లీవులు విడుదల చేయాలని కోరారు. మున్సిపాల్టీలో కార్మికుల సంఖ్య రోజురోజుకీ తగ్గుతుందని, పని భారం పెరుగుతుందని, కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. భీమవరం మున్సిపాల్టీలో కరోనా సమయంలో పని చేసిన కార్మికులకు సుమారు రూ.5 లక్షలు పెండింగ్ బిల్లులు నేటికీ విడుదల చేయలేదని, వెంటనే వాటిని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో మార్చి మొదటి వారంలో నిరసన దీక్షలు చేస్తామని, దానికి ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాలని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అసిస్టెంట్ కమిషనర్ జ్యోతికి అందించారు. ఈ ధర్నాలో ఎం.వైకుంఠరావు, మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నీలాపు అప్పన్న, బంగారు వరలక్ష్మి, దానాలు పెద్దిరాజు, నీలాపు సత్యనారాయణ, నీలాపు నాగేశ్వరరావు, దళాల పెదనాగమణి, ఇమ్మానుయేలు, దానాలు నాని, సాయమ్మ వెంకటలక్ష్మి, కె.కృష్ణ, బాబూరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న బి.వాసుదేవరావు

శివరాత్రికి ప్రత్యేక బస్సులు నడపాలి: సిపిఎం

ప్రజాశక్తి - ఆచంట

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా వల్లూరు పరిసర గ్రామాల ప్రజలు ప్రసిద్ధిగాంచిన శ్రీ రామేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వీలుగా ప్రత్యేక బస్సులు నడపాలని సిపిఎం నాయకులు ఇందుకూరి సూర్యనారాయణరాజు, బొర్రా ధర్మారావు, ఆకుమర్తి తిరుపతిరావు ఆర్‌టిసి అధికారులకు విజ్ఞప్తి చేశారు. నరసాపురం, పాలకొల్లు, ఇలపర్రు, వల్లూరు మీదుగా ఆచంటకు బస్సులు నడపాలని వారు డిపో మేనేజర్‌కు విజ్ఞప్తి చేశారు.

వీధిలైట్లు బాగు చేయాలని ధర్నా

ప్రజాశక్తి - భీమవరం

స్థానిక 38వ వార్డు లంకపేటలో వీధిలైట్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు వైకుంఠరావు మాట్లాడుతూ వీధిదీపాలు పది రోజులుగా వెలగడం లేదని ఆరోపించారు. దీనివల్ల చీకట్లో ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. అధికారుల దృష్టికి ఈ సమస్యను పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి దీపాల సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో స్థానికులను సమీకరించి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిహెచ్.వరలక్ష్మి, కె.కుమారి సాయమ్మ, సోమేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.



వినతి అందిస్తున్న నేతలు

మాట్లాడుతున్న అరుణ్

కొనసాగిన సూర్యమిత్ర కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సూర్యమిత్ర పరిశ్రమలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని చేపట్టిన దీక్షలు గురువారం నాలుగో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి అల్లూరు అరుణ్ మాట్లాడుతూ అక్రమంగా తొలగించిన డ్రైవర్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, అధికారులు కార్మికుల సమస్యపై జోక్యం చేసుకోవాలని కోరారు. యాజమాన్య మొండివైఖరిని ఖండించారు. ఈ నెల 22వ తేదీలోపు సూర్యమిత్ర యాజమాన్యం సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని, లేనిపక్షంలో 22 నుంచి సమ్మెలోకి వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమవరం డ్రైవర్స్ గ్రూప్ సభ్యులు సీతయ్య, సురేష్, ఆక్వా యూనియన్ నాయకులు గుండాబత్తుల కోటేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి ఇంజేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు కోరుతూ ఎపిటిఎఫ్ ఆందోళన

ప్రజాశక్తి - పెనుమంట్ర

సిపిఎస్ విధానం తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఎపిటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు పిఎన్‌వి.ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం ఎపిటిపిఎఫ్ ఆధ్వర్యాన తహశీల్దార్ దండు అశోక్‌వర్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 12వ వేతన సంఘాన్ని నియమించాలని, ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్‌వి,సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సిహెచ్‌వి.నరేంద్ర, ప్రధాన కార్యదర్శి కె.రాంబాబు మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు బి.కమలాకర్, జె.నాగరాజు, కె.గంగాధర్, ఎస్.నర్సింబాబు పాల్గొన్నారు.

తణుకురూరల్: సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని ఎపిటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం తహాశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలను మంజూరు చేయాలని, 3, 4, 5 తరగతుల విలీనాన్ని రద్దు చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అల్లం వీరభద్రరావు, మండల అధ్యక్షులు పివి.పెద్దిరాజు, నాయకులు కె.సోమేశ్వరరావు, పి.కృష్ణ, యు.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వినతి అందిస్తున్న నేతలు

మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలు గురించి వివిధ శాఖల అధికారులతో తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది కరోనా పూర్తిగా తగ్గిన నేపథ్యంలో యాత్రికులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని, అన్ని శాఖల సమన్వయం అవసరమని ఆలయ ఛైర్మన్ కొరాడ శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ కె.నాగరేడ్డి, ఇఇ యళ్ళ సూర్యనారాయణ, ట్రస్టీలు, ఎస్ఐ బాలం శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ జానకిరామ్, వైద్య, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆచంట : ఆచంటేశ్వరుని కళ్యాణ మహోత్సవం గురువారం కన్నుల పండుగగా జరిగింది. నెక్కంటి సుబ్బారావు దంపతులు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు గ్రామ పంచాయతీ కార్యదర్శి జివిఎన్ఎల్ నరసింహారావు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా 15 మంది అదనపు సిబ్బందితోపాటు చెత్త సేకరణకు అదనపు ట్రాక్టర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రామేశ్వర స్వామి ఆలయ సమీపంలో తాత్కాలికంగా క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేసి సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. ఉత్సవాల్లో పాలిథిన్ కవర్లు, గ్లాసుల అమ్మకాలను పూర్తిగా నిషేధించామని తెలిపారు. వ్యాపారులు విక్రయిస్తే రూ.500 వరకూ జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

శ్రీసూర్యలో ఘనంగా ఫేర్‌వెల్

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలోని శ్రీసూర్య జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థుల ఫేర్వెల్ డే గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా ఇంటర్మీడియట్ రీజనల్ ఇన్‌స్పెక్టర్ కొరుకొండ చంద్రశేఖర్‌బాబు, విశిష్ట అతిథిగా సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చినమిల్లి సత్యనారాయణ, శ్రీసూర్య విద్యాసంస్థల ఛైర్మన్ ఘంటసాల సూర్యనారాయణ హాజరయ్యారు. అనంతరం చంద్రశేఖర్ బాబు మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలంటే విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరమన్నారు. అనంతరం ఐఏఎస్ జెఇఇ మెయిన్స్, ఐపిసెట్‌లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. చినమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సూర్య విద్యాసంస్థల్లో చదివి వివిధ పోటీ పరీక్షల్లో విజయం సాధించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడ్డారని తెలిపారు. శ్రీసూర్య కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ మాట్లాడారు.

ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

తమ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న ఎన్ఎస్ఎండి అంజుశ్వీర్ నేషనల్ అసిలిటిక్ అథ్లెటిక్స్ టెస్ట్‌లో జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఎన్.కృష్ణంరాజు తెలిపారు. ఈ మేరకు గురువారం స్కూల్లో జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. అకడమిక్‌లోనే కాకుండా కాంగ్ తటిస్ పరీక్షల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ఈ నెల 19న హర్యానాలోని ఇంద్ర ధనుష్ ఆడిటోరియంలో హర్యానా విద్యాశాఖ మంత్రి కన్వర్ పాల్ గుర్జర్, ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్ పద్మశ్రీ గీత్ సేథి చేతుల మీదుగా రూ.10 వేల నగదు, బంగారు పతకం, ప్రశంసాపత్రాన్ని అందుకోనున్నారని ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మధు, నారాయణ, ఎం.బాబా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కళ్యాణ మండపం నిర్మాణానికి..

మరో రూ.10 లక్షలు మంజూరు

ప్రజాశక్తి - ఆచంట

కొడమంచిలి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నిర్మాణానికి ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు మరో రూ.పది లక్షల నిధులు మంజూరుచేసి తన ఉదారతను చాటుకున్నారని సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు గురువారం తూర్పుపాలెంలోని ఎంఎల్ఎ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ బాలనాగు నరేష్, బాలనాగు శ్రీనివాస్, కాజా రాజా పాల్గొన్నారు.

కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

కోడిపందేలదిబ్బ కాలనీ వాసుల ధర్నా

ఎండిఒకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి - పెనుగొండ

కోడిపందేలదిబ్బ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండల అభివృద్ధి కార్యాలయం వద్ద గురువారం కాలనీవాసులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎండిఒ డిబికె కృష్ణంరాజుకు వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందించి మాట్లాడారు. పెనుగొండ గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్‌వివి నరసింహమూర్తి సమక్షంలో ప్రతిరోజూ కాలనీవాసులకు ట్యాంకర్ ద్వారా తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో రోడ్లు, విద్యుత్ సౌకర్యం, డ్రెయినేజీ, అంగన్వాడీ కేంద్రం, వాలంటీర్ల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, షేక్ పాదుషా, శీలం యేసు, నాగిశెట్టి గంగారావు, కాలనీవాసులు గుడాల వాణి, చింతపల్లి పద్మ పాల్గొన్నారు.

ఐకమత్యంగా చర్చి నిర్మాణం అభినందనీయం

శాసన మండలి ఛైర్మన్ మోషేనురాజు, బిషప్ పరదేశీబాబు

ప్రజాశక్తి - పాలకోడేరు

ఐక్యమత్యతకు గొల్లలకోడేరు గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న సెయింట్ పాల్ లూథరన్ చర్చి నిదర్శనమని శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు, ఎఇఎల్‌సి బిషప్ రెవరెండ్ కెఎస్ పరదేశీబాబు అన్నారు. గొల్లలకోడేరులో సుమారు రూ.కోటిన్నరతో నిర్మించిన సెయింట్ పాల్ లూథరన్ చర్చిని బిషప్ పరదేశిబాబు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పరదేశీబాబు, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేనురాజు, ఎంఎల్ఎ మంతెన రామరాజు, ఎస్‌సి కమిషన్ ఛైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడారు. కోట్లాది రూపాయలతో దేవాలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కుక్కల లక్ష్మీ, ఉపసర్పంచి కలిదిండి శ్రీనివాసవర్మ తదితరులను సత్కరించారు.

త్వరగా పదో తరగతి సిలబస్ పూర్తి చేయాలి : డిఇఒ

ప్రజాశక్తి - పెనుమంట్ర

పదో తరగతి విద్యార్థులకు వెంటనే సిలబస్ పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్‌వి.రమణ ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం మార్టేరు ఎస్‌విజిహెచ్ హైస్కూల్లో ఆచంట, పెనుగొండ, పెనుమంట్ర మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో వివిధ అంశాలపై ఎంఇఒ డి.శారద జ్యోత్స్న అధ్యక్షతన చర్చించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల సిలబస్ పూర్తి, నూరుశాతం ఉత్తీర్ణతకు తీసుకోవాల్సి చర్యల గురించి ఉపాధ్యాయులతో మాట్లాడామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఎంఇఒ శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేండ్రలో రీసర్వే ప్రారంభం

పాలకోడేరు: వేండ్రలో రీసర్వే పనులు గురువారం ప్రారంభమయ్యాయి. రీసర్వే అధికారులు డ్రోన్ ఫ్లైట్‌ను మార్కింగ్ చేసి ఎగరవేశారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రైతులు డ్రోన్ ఫ్లైట్‌ను తిలకించేందుకు తరలివచ్చారు. ఈ సందర్భంగా రీ సర్వే డిఐ రాంబాబు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ రాజు, మండల సర్వేయర్ శ్రీనివాస్ రీసర్వేను పరిశీలించి మాట్లాడారు. రీసర్వే వల్ల అనేక ఉపయోగాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూపతి రాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు), సర్పంచి కడలి నాగేశ్వరి, ఉప సర్పంచి సుబ్బరాజు, తహశీల్దార్ షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

చిన్నవయస్సులో వివాహాలు చేయొద్దు

పెనుగొండ: చిన్నవయస్సులో వివాహాలు చేయరాదని, అలా చేయడం వల్ల అనారోగ్యం పాలవుతారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.విజయకుమారి తెలిపారు. బాల్య వివాహాలపై అవగాహన సదస్సు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.విజయకుమారి ఆధ్వర్యంలో త్యాగరాజు కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఒ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేయాలన్నారు. నిబంధనలు ఉన్నప్పటికీ బాల్య వివాహాలను ప్రోత్సహించడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్ఎన్ఎన్.రమేష్, తహశీల్దార్ గురుమూర్తి రెడ్డి, ఆర్ఐ కిరణ్ కుమార్, గ్రామ సర్పంచి శ్యామల సోనీ, పోలీస్‌లు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ జి.అనితకుమారి సూచించారు. కెపిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఎన్‌డిఆర్‌ఎఫ్ సిబ్బంది తహశీల్దార్ అనితకుమారి పరిరక్షణలో ప్రజలకు విద్యార్థులకు ప్రకతి వైపరీత్యాల సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెవిఎన్.మూర్తి, డిటి నరేష్‌కుమార్, రెవెన్యూ పాల్గొన్నారు.

శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి నిధులు

ప్రజాశక్తి - ఆచంట

ముస్లిం మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తోందని, వాటిని ముస్లిములంతా సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. కొడమంచిలి ముస్లిం మైనార్టీ శ్మశానవాటిక ప్రహరీ నిర్మాణానికి సహకరిస్తానని గతంలో ఎంఎల్ఎ హామీ ఇచ్చారు. ఈ క్రమంలో గురువారం నిధులు మంజూరు పత్రాన్ని గురువారం ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షులు సుంకర సీతారామ్, ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యులు షేక్ మహబూబ్ సుభాన్ వలీ, షేక్ ఖాదర్ వలీ, షేక్ అహ్మద్, వలీ షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఎల్ఐసి పాలకొల్లు బ్రాంచి మేనేజర్లు రఘుకుమార్, శ్రీనివాసరావు తెలిపారు. గురువారం దిగమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మెరిట్ ప్రాతిపదికన స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్లు మాట్లాడారు. ప్రతి తరగతి నుంచి ఒక మెరిట్ విద్యార్థికి ఈ బహుమతులు ప్రదానం చేశామని తెలిపారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని కోరారు. పదిలో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన వారికి ఎల్ఐసి వారి స్కాలర్‌షిప్ పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పీర్ షాహెబ్, ఎల్ఐసి అడ్వయిజర్ గూడాల బాలాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కాంట్రాక్టు కార్మికుల నిరసన

పెనుమంట్ర: రిసెర్చ్ స్టేషన్, ఎఆర్ఎస్, ఆర్ఎఆర్ఎస్, కెవికె తదితర విభాగాల్లో కాంట్రాక్టు వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నాయకులు సుధాకర్ డిమాండ్ చేశారు. గురువారం మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరల పెరగడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిరసనకు కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.సుబ్బరాజు సంఘీభావం తెలిపారు.

గ్యాస్ సిలిండర్ పేలి తండ్రీకొడుకులకు గాయాలు

ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దానయ్య, సతీష్

పాలకోడేరు : ఆక్వా చెరువు గట్టుపై నివసిస్తున్న ఓ ఇంట్లో గ్యాస్ బండ పేలి తండ్రీ కొడుకులు తీవ్ర గాయాల పాలైన ఘటన బుధవారం అర్ధరాత్రి జరిగింది. ప్రస్తుతం వారు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గరగపర్రు నుంచి మోగల్లు వెళ్లే మార్గంలో ఉప్పలపాటి వెంకట సత్యనారాయణకు చెందిన ఆక్వాచెరువు గట్టుపై తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం కిర్లంపూడి గ్రామానికి చెందిన శీను దానయ్య భార్యతో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. దానయ్య కొడుకు సతీష్ గుండుకొల్లులో ఉంటున్నాడు. అయితే రెండు రోజుల కిందట తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. దానయ్య భార్య బుధవారం రాత్రి గ్యాస్ పొయ్యిపై వంట చేసింది. తరువాత రాత్రి 12 గంటల ప్రాంతంలో దానయ్య , కుమారుడు సతీష్ స్నానం చేయడానికి గ్యాస్ పొయ్యిపై బిందెతో నీళ్లు పెట్టుకుని పొయ్యి వెలిగిస్తున్న సమయంలో సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ ఘటనలో తండ్రీ కొడుకులు తీవ్ర గాయాల పాలయ్యారు. గ్యాస్ బండ పైపు ఊడిపోయి ఉండడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు నిర్ధారించారు. మంటలు ఎక్కువగా వ్యాపించడంతో దానయ్యకు 70 శాతం, సతీష్‌కు 40 శాతం శరీరం కాలిపోయింది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం భీమవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు తెలిపారు.

రాజశేఖర్ కుటుంబానికి జనసేన చేయూత

ప్రజాశక్తి - వీరవాసరం

జనసేన పార్టీలో ఎవరికైనా ఆపదొస్తే ఆదుకుంటామని పార్టీ జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు(చినబాబు) అన్నారు. తోలేరు గ్రామంలో పాముకాటుకు గురై జనసేన క్రియాశీలక కార్యకర్త అడబాల రాజశేఖర్ మృతి చెందడంతో మృతుడు భార్య ఉషశ్రీకి రూ.ఐదు లక్షల చెక్కును గురువారం అందజేశారు. జనసేన క్రియాశీలక సభ్యత్వం ఉన్న వారికి ఇన్సూరెన్సు వర్తించడంతో ఆ కుటుంబానికి లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ రాజశేఖర్ మరణం తీరనిలోటని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి వేండ్ర లీలా వెంకటకృష్ణ, జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు, వైస్ ఎంపిపి అడ్డాల రాము, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

IN THE COURT OF THE SPECIAL MAGISTRATE : TANUKU

C.C. 569 / 2019

Between:-

Pettitionor / Complainant : వన్నెంరెడ్డి పూర్ణ చంద్రశేఖర అర్జున్

మరియు

Respondants / Accused : కలిశెట్టి శివకుమార్

నిందితుడు హాజరు నిమిత్తం సెక్షన్ 82 : సి.ఆర్.పి.సి. ప్రకారం వేయించిన ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు గ్రంథములో ముద్దాయి కలిశెట్టి శివకుమార్, తండ్రి ; సత్యనారాయణ లోగడ తణుకు యస్.బి.ఐ. ఉద్యోగి, ప్రస్తుత నివాసం కేరాఫ్ కలిశెట్టి సుబ్బలక్ష్మి, ఫ్లాట్ నెం.203, ఎస్.ఎస్. ప్లాజా, థర్డ్ ఫ్లోర్, పాలంగి, ఉండ్రాజవరం, పూర్వం పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, వారికి ఎన్.బి. డబ్ల్యూ వారంటు జారీ కాబడి పై నెంబరు కేసులో ఎన్.ఐ.యాక్టు సెక్షన్ 138 క్రింద కేసు నెం.569/2019 కేసులో నేరానికి పాల్పడినట్లు (లేదా నేరానికి పాల్పడినట్లు అనుమానించ బడినారని) శ్రీ కోర్టు వారి ఎదుట ఫిర్యాదు చేయబడినది. మీపై అరెస్టు వారంటు జారీ చేయుటకు దారి తీసినది. సదరు వారంటు అమలు జరుపుటకు మీరు పరారీలో ఉన్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై **ది.03-03-2023 సం.రం తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం.10-00 లకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారాగా గాని హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

ఇట్లు
K.S.Venkateswarlu, Advocate
For Pettitionors / Complainant
Tanuku, Cell : 9133 39 19 21

Tanuku
Date : 13-02-2023

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.P.No. 33/2022

Between:

M/r. R.R. ఎంటర్ ప్రైజెస్, Rep. by its Propritor Sri Yalla Bandi శ్రీరాములు, ఏలూరు వగైరా ...పిటీషనర్లు

V/s

శ్రీ మారిశెట్టి జయరామ్ వగైరా ...రెస్పాండెంట్లు

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటీషనర్లు దాఖలు చేయు పేపరు పబ్లికేషన్

పై నెంబరు ఐ.పి.33/2022లో 1వ రెస్పాండెంటు అయిన తాళ్ళ ముదునూరుపాడు గ్రామ కాపురస్తులు మారిశెట్టి శ్రీవేణు గోపాల వెంకట కృష్ణమూర్తి గారి కుమారుడు మారిశెట్టి జయరామ్ మరియు గణపవరం గ్రామ కాపురస్తులు 5వ రెస్పాండెంటు అయిన గుడాల సత్యనారాయణ గారి కుమారుడు గుడాల మోహనమురళీ కృష్ణ అను వార్లు శ్రీ కోర్టు వారు పై ఐ.పి.లో పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచూ, కోర్టు అమీనా గార్కి దొరకకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను ది.20-02-2023వ తేదీకు వాయిదా వేసియున్నారు. కావున 1వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మారిశెట్టి జయరామ్ మరియు గుడాల మోహన మురళీ కృష్ణ అను వార్లు సదరు వాయిదా **ది.20-02-2023 సం॥రం తేదీ రోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హజరై మీ అభ్యంతరములు తెలియచేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున పై ఐ.పి. తీర్మానించబడును.

గాజుల గోపీకృష్ణ,
యర్రంశెట్టి లక్ష్మి ప్రసన్న రాణి,
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No. 1127/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:28-02-2023 తేదీకి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అడ్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అడ్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No. 1125/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:28-02-2023 తేదీకి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అడ్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అడ్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No.1128/2022 in I.A.No. 1127/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది: 28-02-2023 తేదీకి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అడ్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అడ్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 1144/2022 in I.P.No. 33/2022

Between:

M/r. R.R. ఎంటర్ ప్రైజెస్, Rep. by its Propritor Sri Yalla Bandi శ్రీరాములు, ఏలూరు వగైరా ...పిటీషనర్లు

V/s

శ్రీ మారిశెట్టి జయరామ్ వగైరా ...రెస్పాండెంట్లు

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పిటీషనర్లు దాఖలు చేయు పేపరు పబ్లికేషన్

పై నెంబరు ఐ.పి.33/2022లో 1వ రెస్పాండెంటు అయిన తాళ్ళ ముదునూరుపాడు గ్రామ కాపురస్తులు మారిశెట్టి శ్రీవేణు గోపాల వెంకట కృష్ణమూర్తి గారి కుమారుడు మారిశెట్టి జయరామ్ మరియు గణపవరం గ్రామ కాపురస్తులు 5వ రెస్పాండెంటు అయిన గుడాల సత్యనారాయణ గారి కుమారుడు గుడాల మోహనమురళీ కృష్ణ అను వార్లు శ్రీ కోర్టు వారు పై ఐ.పి.లో పంపిన నోటీసులు తీసుకొనకుండా కాలయాపన చేయుచూ, కోర్టు అమీనా గార్కి దొరకకుండా తిరుగుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూటెడ్ సర్వీసు ద్వారా అమలు జరుపుటకు గాను ది.20-02-2023వ తేదీకు వాయిదా వేసియున్నారు. కావున 1వ మరియు 5వ రెస్పాండెంట్లు అయిన మారిశెట్టి జయరామ్ మరియు గుడాల మోహన మురళీ కృష్ణ అను వార్లు సదరు వాయిదా **ది.20-02-2023 సం॥రం తేదీ రోజు ఉదయం గం॥10:30 ని॥ల లగాయతు పై కోర్టు వారి ఎదుట హజరై మీ అభ్యంతరములు తెలియచేసుకొనగలరు.** లేని ఎడల మీ పరోక్షమున పై ఐ.పి. తీర్మానించబడును.

గాజుల గోపీకృష్ణ,
యర్రంశెట్టి లక్ష్మి ప్రసన్న రాణి,
అడ్వకేట్స్, తాడేపల్లిగూడెం.

మహారాజశ్రీ తణుకు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం. 407/2021
మరియు ఐ.ఎ.నెం.411/2021
ఇన్ ఓ.ఎస్.నెం. 407/2021

బిట్వీన్:

కోలా సూర్య చంద్రరావు, తండ్రి: నాగేశ్వరరావు, పురుషుడు, వయస్సు 50 సం॥లు, వ్యవసాయం, నడుపల్లి గ్రామం, పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా. ...వాది

మరియు

కూను మణి, తండ్రి: సుబ్బారావు, వయస్సు 52 సం॥లు, పురుషుడు, వ్యాపారం, పైడిపర్రు గ్రామం, తణుకు మండలం, ప॥గో॥జిల్లా. ...ప్రతివాది

వాది తరపున దాఖలు చేసిన పేపరు ప్రకటన

పై నెంబరు గ్రంథంలో ప్రతివాది అయిన మీకు సమన్లు శ్రీ కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారా పలుమార్లు పంపించినను, అవి మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున, మీరు పై కోర్టు వారి ఎదుట **ది.07-03-2023వ సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ తరపు ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చుకోవలెను.** లేనిచో మీ పరోక్షమున తీర్మానించెదరు అని మీకు పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. ఈ పేపరు ప్రకటన దావాలోనూ, మరియు జప్తు పిటీషనులోనూ మీకు తెలియజేయడమైనది.

ఇవటూరి కిషోర్
తణుకు, వాది తరుపు అడ్వకేట్, తణుకు.
14-02-23. సెల్: 98485 44550

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No.1126/2022 in I.A.No. 1125/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:28-02-2023 తేదీకి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అడ్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అడ్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No.1130/2022 in I.A.No. 1129/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది:28-02-2023 తేదికి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అడ్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అడ్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి, భీమవరం వారి కోర్టులో

I.A.No. 1129/2022 in O.S.No. 13/2015

Between:

వీరమల్లు తిరుమల బాబు వగైరాలు ...పిటిషనర్లు/వాదులు

V/s

చేబోలు బ్రహ్మయ్య మరియు వగైరాలు ...రెస్పాడెంట్లు/ప్రతివాదులు

19వ రెస్పాండెంటు: శ్రీమతి చేబోలు సునీత W/o. లేట్: శ్రీరామ చంద్ర మూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

20వ రెస్పాండెంటు: చేబోలు హరి గోపాల్ S/o. లేట్: శ్రీరామ చంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(20వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

21వ రెస్పాండెంటు: చేబోలు వరుణ్ చందు S/o. లేట్: శ్రీరామచంద్రమూర్తి, మొగల్లు, పాలకోడేరు మండలం, ప॥గో॥జిల్లా.

(21వ రెస్పాడెంటు మైనర్ అయినందున గార్డియన్ తల్లి 19వ రెస్పాడెంటు)

పై నెంబరు గ్రంథంలో **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు అనేక పర్యాయములు శ్రీయుత కోర్టు వారి ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను నోటిసులు పంపినను అందుకొనక కాలయాపన చేయుచున్నారని, దానిపై శ్రీయుత కోర్టు వారు పేపరు ప్రకటనకు అనుమతి మంజూరు చేసియున్నారు. శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ది: 28-02-2023 తేదికి వాయిదా అయివున్నది. కావున **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు గార్లు **ది: 28-02-2023 తేదీన ఉదయం 10:30 ని::లకు** తమ అభ్యంతరములు స్వయంగా గాని, తమ అడ్వకేటు గారి ద్వారా గాని శ్రీయుత కోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలియచేసుకోవలేను. లేని ఎడల సదరు గ్రంధమును **19వ రెస్పాడెంటు అయిన శ్రీమతి చేబోలు సునీత, 20వ రెస్పాడెంటు అయిన చేబోలు హరి గోపాల్ మరియు 21వ రెస్పాడెంటు అయిన చేబోలు వరుణ్ చందు** గార్లకు పరోక్షమున తీర్మానింపబడును అని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

అల్లూరి వెంకటేశ్వరరాజు
అడ్వకేటు, భీమవరం
ప్రాంతం: భీమవరం పిటిషనరు తరపు అడ్వకేట్
తేది: 13-2-2023 సెల్:9848211102